DD9 వార్త

తెలుగు దినపత్రిక

సోమవారం, డిసెంబర్ 08, 2025



# ఉత్తమాటలు నమ్మొద్దు

- అధికారంలో లేకుండా నిధులు ఎలా తెస్తారు
- గ్రామాభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం
- ఆలోచించి ఓటు వేయండి
- నిజాయితీగా పని చేసేవాడిని ఎన్నుకోండి, లేదంటే ఐదేళ్లు అవస్థలు పడాలి
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం

2 లో







Dt. 03-09-2025

To
1. The Commissioner, GHMC.
2. The Collector & Dist Magistrate, Ranga Reddy Dist.

Respected Sir,

**Sub**: L.B. Nagar Zone – Hayathnagar Circle -Illegal construction – Running the school without any safely measures - Request to take action against them – Reg.

****

It is came to my knowledge that, Bachupan School, H.No. 3-9-554/31/NR, Manoorabad, L.B. Nagar was running illegally in unauthorised building which was not suitable for School. Also the school is functioning without proper guidelines of School Education Norms.

In that building families are lining in upper floors, this school is not following any fire safety measures, if any fire accident will occur the students life may be in danger. The Building is not having the proper setbacks also and not obtained proper permission from GHMC.

Hence, it is requested to the higher authorities to conduct the detailed enquiry on the above issues and do need full to the Children on public safety measures.

Yours faithfully

(D. CHANDRA SHEKAR REDDY)
Plot No. 98, Sainagar Colony, Mansoorbad,
L.B. Nagar, Hyderabad -500054.
Mobile No.9493880390

03 SEP 2025

Copy to
1. The Zonal Commissioner L.B. Nagar Zone, GHMC.
2. The City Planner L.B. Nagar Zone, GHMC
3. The Dist. Education Officer, Ranga Reddy Dist.



- వామ్మో ఆ స్కూల్ బిడ్డలకు రక్షణ ఏది?
- చిన్నారుల ప్రాణాలను పణంగా పెట్టి చదువులా?
- మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్ భవనంలో లో డేంజర్ చదువులు
- నివాస గృహాల్లో లో తరగతి గదులు,ఆ ఇంటిపైనే నివాసాలు
- గ్యాస్ లీకేజ్,ఎలక్ట్రికల్ ఐటమ్స్ తో ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి
- నడవడానికి సరిగ్గా మెట్లు లేవు..బయటకు వెళ్ళడానికి పెద్ద గేట్లు లేవు
- ముక్కుపచ్చలారని చిన్నారుల ప్రాణాలతో చలగాటం
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని జీహెచ్ఎంసీ, విద్యాశాఖ అధికారులు.
- ప్రాణాలు పోయేదాక పట్టించుకోరా?

# బచ్పన్ సే బచావో

నిబంధనలకు విరుద్ధమైన భవనంలోనే పాఠశాల నిర్వహణ

అనుమతులన్నీ అడ్డదారుల్లోనే తెచ్చారని ఆరోపణలు

ప్రమాదాలకు నిలయంగా ప్రైవేట్ స్కూళ్లు

పట్టించుకోని విద్యాశాఖ, మునిసిపల్ శాఖ

ప్రమాదపుటంచుల్లో మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్

ఆదాయం వస్తుందంటే ఏం చేయడానికైనా ఎంత పెద్ద తప్పు చేయడానికి సిద్ధపడుతుంటారు కొందరు అవినీతి పరులు అందుకు నిబంధనలు తుంగలో తొక్కి అనుమతులు అడ్డదారుల్లో ఇప్పిస్తూ సొమ్ము చేసుకుంటారు ఎల్బీ నగర్ మన్సూరాబాద్ లోని బచ్పన్ స్కూల్ బిల్డింగ్ ఒక నివాస గృహం లో ఏర్పాటు చేసి పాఠశాల నిర్వహిస్తున్నారు నిబంధనలు సరిగా లేకపోతే అనుమతులే ఉండవు అలాంటిది అన్ని అనుమతులు పొంది అంత బహిరంగంగా పాఠశాల నిర్వహించడం వెనుక అధికారులను బాగానే మేనేజ్ చేసేరనే ఆరోపణలు వస్తున్నాయి

ఎల్బీనగర్ (డి డి9 వార్త)

2 లో



## రాత్రి పూట సామాన్యుడిలా సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

- బైక్ పై వెళ్ళి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వ వైద్యంపై భరోసా!
- పేదలకు మెరుగైన వైద్యంపై దృష్టి పెట్టాలని సూచన.
- వైద్యులు సిబ్బందికి అభినందనలు

8 లో



## లోగుట్టు పెరుమాళ్లకెరుక

- పురోహితుల పంచాయితీ తేలేదెన్నడు
- నోటిఫికేషన్ లేకుండానే నియామకాలు
- పరిచారికలు,సహాయ అర్చకుల నియామకాల్లో నిజమెంత
- ఈవో కనుసన్నల్లోనే వ్యవహారం జరుగుతుందనే ఆరోపణలు
- ఇంత జరుగుతున్న స్పందించకపోవడం పై అనుమానాలు
- పురోహితుల పంచాయితీ శీర్షికతో ఉన్నతాధికారుల ఆరా?

మల్లూరు శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో నియామకాల వివాదం

10 లో

ప్రముఖ పుణ్యక్షేత్రం ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయంలో దేవాదాయ శాఖ నుండి కానీ పాలక మండలి నుండి కానీ ఎటువంటి అనుమతులు నోటిఫికేషన్ లేకుండా అనధికార నియామకాల ఎలా జరిగాయి అనే విషయంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి 2016 నుంచే పాలక మండలి సైతం లేకుండానే ఉంది పుణ్యక్షేత్రం లో జరుగుతున్న వ్యవహారం పై డిడి9 వార్త ప్రచురించిన "పురోహితుల పంచాయితీ"శీర్షిక పై అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది అంతేకాదు అందుకు సంబంధించిన వారి పై కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా,ఈ నియామకాల వ్యవహారంలో ఉన్నది ఎవరు అనే విషయం పై ఆరా తీస్తున్నట్లు సమాచారం ఈఓ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం అంత జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

మంగపేట, (డిడి9 వార్త)




# బచ్పన్ సే బచావో

- నిబంధనలకు విరుద్ధమైన భవనంలోనే పాఠశాల నిర్వహణ
- అనుమతులన్నీ అడ్డదారుల్లోనే తెచ్చారని ఆరోపణలు
- ప్రమాదాలకు నిలయంగా ప్రైవేట్ స్కూళ్లు
- పట్టించుకోని విద్యాశాఖ, మునిసిపల్ శాఖ
- ప్రమాదపుటంచుల్లో మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్
- వామ్మో ఆ స్కూల్ బిడ్డలకు రక్షణ ఏది?
- చిన్నారుల ప్రాణాలను పణంగా పెట్టి చదువులా?
- మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్ భవనంలో లో డేంజర్ చదువులు
- నివాస గృహాల్లో లో తరగతి గదులు,ఆ ఇంటిపైనే నివాసాలు
- గ్యాస్ లీకేజ్,ఎలక్ట్రికల్ ఐటమ్స్ తో ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి
- నడవడానికి సరిగ్గా మెట్లు లేవు..బయటకు వెళ్ళడానికి పెద్ద గేట్లు లేవు
- ముక్కుపచ్చలారని చిన్నారుల ప్రాణాలతో చలగాటం
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని జీహెచ్ఎంసీ, విద్యాశాఖ అధికారులు.
- ప్రాణాలు పోయేదాక పట్టించుకోరా?





To
1. The Commissioner, GHMC.
2. The Collector & Dist Magistrate, Ranga Reddy Dist.

Respected Sir,

**Sub**: L.B. Nagar Zone – Hayathnagar Circle -Illegal construction – Running the school without any safely measures - Request to take action against them – Reg.

****

It is came to my knowledge that, Bachupan School, H.No. 3-9-554/31/NR, Manoorabad, L.B. Nagar was running illegally in unauthorised building which was not suitable for School. Also the school is functioning without proper guidelines of School Education Norms.

In that building families are lining in upper floors, this school is not following any fire safety measures, if any fire accident will occur the students life may be in danger. The Building is not having the proper setbacks also and not obtained proper permission from GHMC.

Hence, it is requested to the higher authorities to conduct the detailed enquiry on the above issues and do need full to the Children on public safety measures.

Yours faithfully

(D. CHANDRA SHEKAR REDDY)
Plot No. 98, Sainagar Colony, Mansoorbad,
L.B. Nagar, Hyderabad -500054.
Mobile No.9493880390

03 SEP 2025

Copy to
1. The Zonal Commissioner L.B. Nagar Zone, GHMC.
2. The City Planner L.B. Nagar Zone, GHMC
3. The Dist. Education Officer, Ranga Reddy Dist.

**ఎల్బీనగర్ (డి డి9 వార్త):** అదో కార్పోరేట్ ప్రీ ప్రైమరీ స్కూల్ ఆ స్కూల్ లో చదివేదంతా ముక్కు పచ్చలారని చిన్నారులే...స్కూల్ వరకు తీసుకెళ్లి తమ బిడ్డలను వారి పేరెంట్స్ ఎంతో నమ్మకంగా టీచర్స్, సిబ్బంది చేతిలో పెడతారు.అయితే ఇంత నమ్మకంగా పేరెంట్స్ తమ బిడ్డలను అప్పజెప్తుతున్న ఆ స్కూల్ లో మాత్రం ఆ చిన్నారులకు సేఫ్టీ లేదనే విషయాన్ని ఆ పేరెంట్స్ గుర్తించలేకపోతున్నారు.ఇది ఎల్బీనగర్ మన్సూరాబాద్ లోని ఉన్న బచ్పన్ స్కూల్ బిల్డింగ్ తతంగం...సాధారణంగా ప్రైమరీ స్కూల్ సరైన మౌలిక సదుపాయాలతో నామ్స్ ప్రకారం ఉండాలి.గ్రౌండ్ ఫ్లోర్ లో మంచి వెంటిలేషన్ తో పాటు కమర్షియల్ ప్రాంతానికి దూరంగా ఉండాలి,ఫైర్ ఎన్ఓసి, ప్లే గ్రౌండ్ ఉండాలి ఇంకా భవనం నాణ్యత ప్రమాణాలతో అన్ని భావన అనుమతులు(ఆక్యుపెన్సీ సర్టిఫికెట్) ఉండాలి...కానీ ఈ స్కూల్ మాత్రం ఓ నివాస గృహంలో కొనసాగుతుంది. నర్సరీ నుండి 5వ తరగతి వరకు కొనసాగిస్తుండగా సుమారు 300 మంది నుండి 500మంది విద్యార్థులు చుదువుకుంటున్నారు.ఈ స్కూల్ బిల్డింగ్ కు ఎలాంటి నామ్స్ తో లేదు.

పై అంతస్తులో కొంతమంది నివాసం ఉంటున్నారు. గ్రౌండ్ పోర్షన్ తో పాటు రెండు అంతస్థులలో స్కూల్ నడుస్తుండగాపై అంతస్తులో నివాసం ఉంటున్నారు.ఇరుకు గదులు ఇరుకుగా ఉండే మెట్లు...ఇది ఇలా ఉంటే ఏదైనా జరగకూడని ప్రమాదం జరిగితే 500మంది చిన్నారుల భవిష్యత్ ఏంటి అని ప్రశ్నార్థకం అయ్యింది. పై అంతస్తులో ఉండే నివాసంలో గ్యాస్ లాంటి ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు ఉంటాయి.అక్కడ ఏమైనా ఫైర్ ఏర్పడితే తీవ్ర ఇబ్బంది ఎదురయ్యే ప్రమాదం ఉంది.ఈమెర్జెన్సీలో చిన్నారులు బయటకు వచ్చే అవకాశం కూడా లేదు. కనీస మౌలిక వసతులు, సరైన అనుమతులు లేని ఈ బిల్డింగ్ ను ఎంచుకున్న బచ్పన్ స్కూల్ యాజమాన్యం ఎలా ఎంచుకుందో తెలియదు కాని ఎంతో నిబ్బద్దతతో ఉండే ఆ సంస్థ ఇలాంటి బిల్డింగ్ ను ఎంచుకోవడంపై విద్యార్థుల జీవితాలనే పణంగా పెట్టినట్లు కనబడుతుంది.ఈ స్కూల్ కు కనీస ప్లే గ్రౌండ్ ఉండదు ఉంటే ఎక్కడో 100మీటర్ల దూరంలో ఓ చిన్న ప్లాట్ లో ఉంటుంది స్కూల్ నుండి గ్రౌండ్ వరకు చిన్నారులు వెళ్లాలంటే రద్దీగా ఉన్న రోడ్డుపై వాహనాల మధ్య నుండి నడుచుకుంటూ వెళ్లాల్సిందే.

ఇలా ప్రతీ క్లాస్ కు ఎదో ఓ టైంలో ఆ గ్రౌండ్ కు వెళ్లాల్సిందే ఇలాంటి కనీస రక్షణ లేని బిల్డింగ్ లో స్కూల్ కు అనుమతులు ఎలా ఇచ్చారో విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉండగా అనుమతులు లేని బిల్డింగ్ లో అక్రమ మార్గంలో స్కూల్ కు అనుమతులు తెచ్చుకొని స్కూల్ నడిపే వరకు జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారో వారు ఎందుకు చేతులు ముడుచుకొని ఉంటున్నారో అర్థం కావడం లేదు.ఇదే విషయంపై గత నెల రోజుల క్రితం జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ తో పాటు జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం లేదని కొంతమంది పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమీషనర్,విద్యాశాఖ ఉన్నత అధికారులు అయిన స్పందించి అభం శుభం తెలియని చిన్నారులు ప్రమాదబారిన పడకముందే చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.





# ఉత్తమాటలు నమ్మొద్దు

- అధికారంలో లేకుండా నిధులు ఎలా తెస్తారు
- గ్రామాభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం
- ఆలోచించి ఓటు వేయండి
- నిజాయితీగా పని చేసేవాడిని ఎన్నుకోండి, లేదంటే ఐదేళ్లు అవస్థలు పడాలి
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం

**జనగామ,డిసెంబర్7, (డిడి9 వార్త):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల ప్రచారానికి వేడి చేకూరింది. “ప్రభుత్వం అండతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ... మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం” అని ఆదివారం కాంగ్రెస్ శ్రేణుల శక్తి ప్రదర్శనలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వంలో లేని వారు గ్రామాల కోసం ఎలాంటి నిధులు తేలేరని తేల్చి చెప్పారు కాబట్టి ఆలోచించి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు రఘునాథపల్లి మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రభుత్వ అండ లేకుండా గ్రామాలకు నిధులు రాకపోవడంతో అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు.

# మేడారం అభివృద్ధిపై సీతక్క ప్రత్యేక శ్రద్ధ..!!

- అధికారులంతా భక్తులరాను గమనించాలని ఆదేశం,,
- గిరిజన సంప్రదాయం, సంస్కృ తి ప్రతిభించె విధంగా పనులు
- అమ్మవార్లసేవలో అధికారులు తరించిపోయె విధంగాఉండాలె
- గద్దెల ప్రాంత మంతా కలియ దిరిగి పరశీలించిన మంత్రి,,,



**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 07 డిడి9 వార్త**

మహజాతర సమీపిస్తుంది ఇంకా 48 రోజులె మిగిలింది, జాతర సమీస్తుండటంతొ భక్తులరద్దీ పెరిగింది. అమ్మవార్ల గద్దెలను ఆదునీకరణ చేస్తున్నారు, పనులుముమ్మరంగా చేస్తున్నారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నాయి ఈక్రమంలొ శిశు,పంచాయితీరాజ్ శాఖల మంత్రి ప్రత్యేకశ్రద్ధను చూపుతున్నారు, రెండు,ముదురోజుల పాటుమేడారం వైపునె తిష్టవేసి ఉన్నారు, జాతరప్రాంగణం అంతా కలియ దిరిగి పనులను ఓకొక్కటిగా పరశీలించి చూస్తున్నారు, గోవిందరాజు,పగిడిద్దరాజు గద్దెలనిర్మాణాల పనులుపూర్తయినాయి అయినప్పటికి తుదిరూపం పనులు గిల్స్ ఏర్పాటు మట్టితొ లోపల చదును చేయడం వంటి పనులు ఇంకామిగిలినాయి ఈరెండుగద్దెల పనులె ఇంత ఆలస్యమైతె మిగతాపనులె ఇంకెంత ఆలస్యం కానున్నాయనె సందేహాలు కలుగుతున్నాయి అందుకనే మంత్రి ప్రత్యేకశ్రద్ధ చూపడం కొంచెంప్రధాన్యత సంతరించుకుంది

**మరుసటిరోజె కలెక్టర్ ,ఎస్పీ మేడారం సందర్శన,,!!**

మంత్రి సీతక్క మేడారం వచ్చివెల్లిన మరుసటిరోజువె కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ మేడారం వచ్చారు పనులను పరశీలించారు ఆర్ అండ్ బి ఈ ఈ ని పనులవివరాలను అడిగారు దగ్గరపడ్డాయని తెలిపారు కొదిరోజులలో పూర్తవుతాయని ఆ ఇద్దరు అధికారులకు వివరించారు, అంతటితో ఆగకుండా మంత్రిసీతక్క ఆదేశాల ప్రకారం తొందరగా చేస్తె అందరికి బాగుంటుందని సూచించారు భక్తులరద్దీ పెరిగితె అందరికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు, ప్రహరీగొడ, ద్వజస్తంబాల పనులు వేగంపెంచాలని లేకపోతె చివాట్లు పడతాయని అంతమట్టుకు తెచ్చుకోవడం ఎందుకనె దోరణిలో అధికారులు ఉన్నారు,

**దగ్గర పడుతున్నరోడ్డువిస్తరణ**

ఊరిలోనుంచి ఊరట్టంస్తూపం దాక 3 కిలోమిటర్లు నిర్మిస్తున్న రోడ్డుపనులు కూడదగ్గర పడుతున్నాయి.కోట్లాదిరూపాయలతొ చేపట్టిన ఈరోడ్డు విస్తరణ పూర్తయితె భక్తులు వెసులుబాటు కలుగుతుంది, ఏది ఏమైనప్పటికి ఈసారీ చేపట్టిన అభివృద్ధి పనులు మల్లి పదేండ్ల దాక చరిత్రలొ నిలిచిపోయె విధంగా ఉంటున్నాయి, గద్దెలపనులు, రోడ్డువెడల్పు, ఈపనులు మాత్రం తరతరాలుగా గుర్తుండి పోయెవిధంగా ఉండబోతున్నాయి గతంలొ ఉన్నసమస్యలను అధికమించనున్నాయి

**సీతక్కకృషితోనె ప్రభుత్వం మేడారం అభివృద్ధి,,!!**

ఈసారీమేడారాన్ని రూపు రేఖలు మార్చాలనె నిశ్చయంతొ మంత్రిసీతక్క నిర్ణయించుకున్నారు ఈక్రమంలొ పార్టీ అదికారంలోకి వచ్చింది, సి ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మంత్రిసీతక్క ఆలోచనలను పరిగణలోకి తీసుకుని సి ఎం ముందడుగు వేశారు మేడారంపై దృష్టిపెట్టి ఏమేమి కావాలొ ప్రణాళికలు సిద్ధంచేయమని తెలిపారు అదేక్రమంలొ అభివృద్ధికి నిధులు మంజూరిచేసి పనులు మాష్టర్ ప్లాన్ ప్రకారం చేస్తున్నారు, రాష్టవ్యాప్తంగా మేడారంపైనె దృష్టిపడింది మంత్రి పొంగులేటిసైతం సీతక్క, కొండసురేఖ సహచరగణంతొ చేయికలిపి పనులు చేయించుతున్నారు.

# కదం తొక్కిన కాంగ్రెస్

- పస్రా గ్రామ పంచాయతీలో జోరుగా ప్రచారం
- ఊపందుకున్న సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలతకు ప్రజాదరణ

**గోవిందరావుపేట – డిసెంబర్ 7, డీడీ9 వార్త**

పస్రా గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం కోసం ప్రచారం వేగం అందుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత గ్రామంలో విస్తృతంగా పాదయాత్ర చేస్తూ ప్రజల్లో ఆదరణను పొందుతున్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న ఆమె ప్రచార యాత్రకు గ్రామస్థులు విశేష స్పందన ఇస్తున్నారు. పాదయాత్రలో భూక్య సుమలతకు గ్రామ ప్రజలు “జై సుమలత” అంటూ హర్షధ్వానాలతో స్వాగతం పలుకుతున్నారు. గత రెండు సార్లు అవకాశాలు దక్కకపోయినా, ప్రజల్లోనే ఉండి సేవలు అందించిన సుమలత ప్రజాదరణ మరింత బలపడినట్లు కనిపిస్తోంది. గ్రామస్థులు “ఈసారి మీ గెలుపు ఖాయం… మన ఓటు ఫుట్‌బాల్ గుర్తుకు” అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



**మీడియాతో మాట్లాడిన సుమలత మాట్లాడుతూ**

“ప్రజల్లో కనిపిస్తున్న విశేష స్పందన మా పార్టీకి, మా బృందానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. పస్రా గ్రామ అభివృద్ధి కోసం నా పాదయాత్ర, నా వాగ్దానం కొనసాగుతూనే ఉంటుంది” అని తెలిపారు.

గ్రామ రాజకీయాల్లో వేడి పెరిగిన సమయంలో, కాంగ్రెస్ శ్రేణులు “జై సీతక్క – జై సుమలత” అంటూ ప్రచార వేగాన్ని మరింత పెంచాయి.

పస్రా గ్రామంలో కాంగ్రెస్ వైపు ప్రజానీకం మొగ్గుచూపుతున్న వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది.

# మీ ఇంటి ఆడబిడ్డని ఒక్క అవకాశం ఇవ్వండి..

- ఏనిక శ్వేత.సర్పంచ్ అభ్యర్థి కూనవరం గ్రామపంచాయతీ..



**మణుగూరు.డిసెంబర్7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కూనవరం గ్రామ పంచాయతీలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం సి పి ఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరచిన కూనవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా శ్రీమతి ఏనిక శ్వేత (వీరి ఎన్నికల గుర్తు ఉంగరం) అలాగే 3వార్డు నెంబర్ గా మీడిదొడ్ల లోకేష్ (వీరి ఎన్నికల గుర్తు (గ్యాస్ సిలిండర్) గెలుపు కొరకు వారికి కేటాయించిన గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పాయం శ్రీను, మిడిదొడ్ల లోకేష్, అలాగే కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు పాయం నాగరాజు, ఆకారపు వీరభద్రాచారి, గొర్రె ప్రశాంత్, కేతం శ్రీధర్,కూనవరం కాంగ్రెస్ మహిళా విభాగం నాయకులు ఎమ్ డి. జహ, కొల్లు ఉదయశ్రీ, ఏనిక మంగతాయారు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజలే తమ పార్టీ బలం..

- "అభివృద్ధి,సంక్షేమమే తమ లక్ష్యం"..
- కాంగ్రెస్ పార్టీలో చేరికల సందర్భంగా ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు.డిసెంబర్7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం నాడు కరకగూడెం మాజీ ఎంపీటీసీ నాయకులు వట్టం. సురేందర్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన మొత్తం 30 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, టి పి సి సి మెంబర్ చందా సంతోష్,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, మరియు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రచార వాహనం పై దాడి చేయడం సరికాదు..

- పోలీసు స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే రేగా ధర్నా..

**మణుగూరు.డిసెంబర్7 (డి డి 9వార్త)**

మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ వాహనం పై కాంగ్రెస్ కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయక పోవడంతో ఆయన తమ పార్టీ సభ్యులతో కలిసి పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ నందు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని,ప్రజలలో తమ పార్టీ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.





# రైస్ మిల్ పై సివిల్ సప్లై అధికారుల దాడి..

- **300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత**

**హుజురాబాద్, డిసెంబర్ 07 (డీడీ 9 వార్త ):**

హుజురాబాద్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులోని వీరాంజనేయ ట్రేడర్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 300 క్వింటాళ్లపైన రేషన్ బియ్యాన్ని ఎన్ ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అధికారులు మెరుపు దాడి చేసి రెండు ఆటో లను సీజ్ చేశారు. అలాగే మిల్లు యజమానిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని సివిల్ సప్లై డీఎం కు అప్పగించారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఓఎస్డీ ప్రభాకర్, ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, టాస్క్‌ఫోర్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్, ఎస్సై జంపయ్య పాల్గొన్నారు.



# పోలీస్ బ్యాచ్ స్ఫూర్తి

- **మరణించిన సహచరుడి కుటుంబానికి 68,000 ఆర్థిక సహాయం**

**భద్రాచలం, డిసెంబర్ 07 (DD9 వార్త)**

సహోద్యోగుల మధ్య పరస్పర సహకారం, మానవత్వం ఎంత గొప్పదో నిరూపిస్తూ, 2009 పోలీస్ బ్యాచ్ సభ్యులు ఒక ఆదర్శప్రాయమైన నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించిన తమ బ్యాచ్‌కు చెందిన తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలబడ్డారు. వివరాల్లోకి వెళితే, 2009 బ్యాచ్‌కు చెందిన జమ్ముల PC 2891 గారు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి కలిగిన ఈ తీరని లోటు పట్ల చింతిస్తూ, జమ్ముల గారి 2009 బ్యాచ్‌లోని సహోద్యోగులందరూ తమవంతు సహాయంగా నిధులు సేకరించారు. మానవతా దృక్పథంతో, తమ బ్యాచ్ సభ్యులు అంతా కలిసి మొత్తం 68,000 (అరవై ఎనిమిది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించి, జమ్ముల గారి కుటుంబానికి అందజేశారు. "మా తోటి ఉద్యోగి అయిన జమ్ముల గ మృతి చెందడం మా బ్యాచ్‌కి తీరని లోటు అని అన్నారు . ఈ కష్ట కాలంలో వారి కుటుంబానికి మేము చిన్నపాటి అండగా నిలబడగలిగాం. మా బ్యాచ్ సభ్యులందరి తరపున ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది," అని 2009 బ్యాచ్‌కు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణలో నిత్యం ఎదుర్కొనే ఒత్తిళ్ల మధ్య కూడా తోటి ఉద్యోగుల పట్ల చూపిన ఈ గొప్ప మనసు, వారిలో ఉన్న బలమైన అనుబంధాన్ని, వృత్తి పట్ల వారి నిబద్ధతను చాటుతోంది.

# అంబేద్కర్ ఆశయాల సాధనే ప్రతి పౌరుడి ధ్యేయం కావాలి

- **కాటాపురంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం**

**ఏటూర్ నాగారం, డిసెంబర్ 7,(డీడీ9 వార్త)**



కాటాపురం క్రాస్‌రోడ్డు వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు చిట్టినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా దానుక నర్సింగరావు మాట్లాడుతూ**

“దేశంలోని పేదలు, అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారు. పెద్ద చదువులు చదివి, పేదల అభివృద్ధి కోసం అనేక చట్టాలను రాజ్యాంగంలో సమగ్రంగా చేర్చి దేశానికి న్యాయ సమ్మత దిశానిర్దేశం ఇచ్చారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో పేదలు నలిగిపోకుండా, అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు పోరాడిన మహానుభావుడు అంబేద్కర్” అని అన్నారు.

అయితే నేటి పాలకులు కేంద్రం గానీ, రాష్ట్రం గానీ చట్టాలను సరిగా అమలు చేయకుండా పేదల హక్కులను అణచివేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. కార్యక్రమానికి క్రాస్‌రోడ్డు ఎస్సీ కాలనీ, పాత బస్టాండ్ మేస్త్రి సంఘం, వివిధ రాజకీయ పార్టీలు చెందిన నాయకులు హాజరయ్యారు.

దిడ్డి మోహన్ రావు, పులి నర్సయ్య, సయ్యద్ హుస్సేన్, ముంద్రాతి రాజమౌళి, దొడ్డెపెల్లి సామయ్య, దానుక నర్సింగరావు, మేడిశెట్టి నర్సింహయ్య, శెట్టిపెల్లి రామకృష్ణ, శెట్టుపెల్లి సతీష్, బందెల సమ్మయ్య, తడిక హరీష్, దిడ్డి రంజిత్, రంగు సత్యం, కన్నమల్ల శ్రీనివాస్, ఇందార పులాలయ్య, వెంకటేశ్వర్లుం, పాలకుర్తి బాబు, పుల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమకారులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

## -డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం

**హన్మకొండ,డిసెంబర్ 7,(డిడి9 వార్త):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడినా ఉద్యమానికి అసలు నాంది పలికింది యూనివర్సిటీల లోని విద్యార్థి ఉద్యమకారులే. కాలేజీలను, వర్సిటీ ప్రాంగణాలను యుద్ధభూములుగా మార్చి ఎన్నో పోరాటాలు చేసి, ఎంతో మంది కేసులు భరించి , జీవితాలనే అంధకారంలోకి నెట్టేసుకున్న విద్యార్థులు చాలా మందేఉన్నారు,ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టాలని, విద్యార్థి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఆదివారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో ప్రభుత్వ భూములను పరిశీలించినట్లుగా తెలిపారు. పలివెల్పుల గ్రామ శివారులోని బర్రెంకలకుంటకు సంబంధించిన ప్రభుత్వ భూమి మొత్తం 16 ఎకరాలు ఉండగా, ఈ భూమిలో కొంతభాగం ఇప్పటికే కబ్జాకు గురైందని పేర్కొన్నారు. ఈ కబ్జాలను ప్రభుత్వం తక్షణం తొలగించి విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమం కోసం నిలబెట్టాలని డిమాండ్ చేశారు. కోమటిపెల్లి రైల్వే గేట్ దాటి ఉన్న దేవన్నపేట్ గ్రామ శివారులోని 10 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా పెద్ద మనుషుల చేతుల్లో అక్రమ కబ్జాకు గురైందని తెలిపారు. ఈ భూమిని కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని ఉద్యమకారులకు కేటాయించాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వం స్పందించకపోతే**

కవితక్క పిలుపుతో డిసెంబర్ 9 తరువాత భూ పోరాటాలు ప్రారంభిస్తామని, జాగృతి జెండాలు ఎగురవేసి 250 గజాల స్థలాలను ఉద్యమకారులకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు మెరుగు రాధాకృష్ణ, దయ్యాల నాగరాజు, మౌనిక, హన్మంతచారి, రత్నాకర్, పవన్, పున్నం తదితరులు పాల్గొన్నారు.

# పూనెం కృష్ణ దొర గెలుపును ఎవరు ఆపలేరు

- **కాంగ్రెస్ సంక్షేమ పథకాలే విజయానికి బాటలు -- సీనియర్ ఆదివాసి**
- **నాయకుడు పూనెం వీరభద్రం ధీమా**

**భద్రాచలం, డిసెంబర్ 7 (డిడి9 వార్త )**

ఈనెల 11న జరగనున్న భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ విజయాన్ని అడ్డుకునే శక్తి ఏదీ లేదని సీనియర్ ఆదివాసీ నాయకుడు పూనెం వీరభద్రం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడకలా సులువుగా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నాయకత్వంలో చేపట్టిన రహదారులు, విద్య, వైద్య సదుపాయాలు, నీటి పారుదల, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలు భద్రాచలం చరిత్రలో చిరకాలం గుర్తుండిపోతాయని కొనియాడారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యల సహకారంతో భద్రాచలం పట్టణానికి కొత్త దిశ చూపే పక్కా ప్రణాళికలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని వీరభద్రం వివరించారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి:**

అభ్యర్థి పూనెం కృష్ణకున్న నీతి, నిజాయితీ, నిబద్ధతే ఆయన అభ్యర్థిత్వాన్ని మరింత బలోపేతం చేశాయని వీరభద్రం తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కేవలం అభివృద్ధికి ఓటు వేయాలని, భద్రాచలం మరింత వేగంగా ముందుకు సాగాలంటే పూనెం కృష్ణను గెలిపించడం అత్యవసరమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం ప్రజలు చూపుతున్న అభిమానం, ప్రజాస్వామ్య చైతన్యం దృష్ట్యా పూనెం కృష్ణతో పాటు, కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న వార్డు సభ్యులు కూడా భారీ మెజార్టీతో విజయపథంలో దూసుకుపోతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు



# సర్పంచ్ ఎన్నికల కౌంట్‌డౌన్‌తో మండుతున్న పల్లెలు

- **వర్గాలు, కులాలు, స్థానిక నాయకులు అగ్నిపర్వతంలా తలపడుతున్న గ్రామ రాజకీయం**




**మంథని డిసెంబర్ 07; (డిడి 9 వార్త)**

మంథని నియోజకవర్గం మొత్తం సర్పంచ్ ఎన్నికల వేడి ఊపిరి పీలుస్తోంది. గోదావరి ఒడ్డున ప్రశాంతంగా కనిపించే పల్లెలు ఇప్పుడు వర్గపోరు, కుల సమీకరణలు, నాయకత్వ ఆధిపత్యం కారణంగా అగ్నిపర్వతంలా మంటలు రేపుతున్నాయి. గత మూడు నెలలుగా నెమ్మదిగా మరిగిన రాజకీయ ఉద్రిక్తతలు, ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరపడటంతో ఒక్కసారిగా ఉప్పొంగి బయటపడుతున్నాయి. ఏ గ్రామానికైనా వెళ్లినా రెండు మాటల్లో వినిపించే విషయం ఒకటే —— "ఎవరికి ఏ వర్గం? ఎవరి అభ్యర్థి? ఎవరు మంత్రి వర్గం?" అంటూ గ్రామాల్లో చర్చలు మారుమ్రోగుతున్నాయి.

మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ ఏ మండలానికి వెళ్లినా అక్కడి గ్రామాల్లో రెండు శిబిరాలు బలంగా ఎదురెదురుగా నిలిచాయి. ఒక వైపున ప్రస్తుత అధికార వర్గం నిలుస్తే, మరోవైపున పాత స్థానిక నాయకులు——మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గతంలో కాంగ్రెస్‌లో కీలక పాత్రలు పోషించిన నేతలు——తమ ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రంగంలోకి దిగారు. గ్రామాల్లో ఈ రెండు వర్గాలే కాకుండా, కొత్తగా ఎదుగుతున్న యువ నాయకుల గ్రూపులు కూడా ఎదురు పోటీలో నిలవడంతో ప్రతి పంచాయతీలో కనీసం మూడు నుంచి నాలుగు రాజకీయ బ్లాక్‌లు కనిపిస్తున్నాయి.

ఈసారి విడుదలైన రిజర్వేషన్ లిస్ట్ మంథని నియోజకవర్గ రాజకీయాలను పూర్తిగా తలకిందులు చేసింది. OCగా ఉన్న గ్రామాలు BCకు, BC గ్రామాలు SC/STకు మారడంతో పాత వర్గాలు తమ స్థానాలు కోల్పోయి కొత్తగా ఆ వర్గాల నుంచి నాయకులు ఎదిగారు. చాలాచోట్ల మహిళా రిజర్వేషన్ రావడంతో అసలు పోటీ భార్యల, చెల్లెల్ల పేర్లలో జరుగుతున్నా, వాస్తవానికి మగవారే వేదిక వెనుక అసలు నేతలు. ఇళ్లలోనే రెండు గ్రూపులుగా విడిపోయిన సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ మార్పుల ధాటికి పాత ఆధిపత్యాలు దెబ్బతినడంతో గ్రామాల్లో ఆగ్రహం, అసంతృప్తితో కూడిన రాజకీయ వాతావరణం పెరిగింది.

గత ఎన్నికల్లో ఉన్న పగలు, వ్యక్తిగత విభేదాలు కూడా ఈసారి మళ్లీ మంటలు రేపుతున్నాయి. అప్పట్లో జరిగిన గొడవలు, ఆరోపణలు, కేసులు ఇప్పటికీ చాలా గ్రామాల్లో మిగిలి ఉండడంతో, ఆ పాత వివాదాలు ఇప్పుడు ప్రచారంలో ఆయుధాలుగా మారాయి. "ఎవరికి తగిలితే వాళ్లదే గ్రామం" అన్నట్టుగా కొన్ని గ్రామాల్లో రాజకీయ పోరు వ్యక్తిగత ద్వేషానికి చేరిపోయింది. గ్రామ సభలు కూడా రెండు శిబిరాలుగా చీలిపోయి మాటల యుద్ధాలు, ఆరోపణలు, ప్రతిఆరోపణలతో దద్దరిల్లుతున్నాయి.

ఈ మొత్తం సమీకరణలో మంత్రి వర్గం పాత్ర అత్యంత కీలకం. అభ్యర్థుల ఎంపిక, వర్గాల సమన్వయం, ఒక్కో గ్రామంలో ప్రచారం దిశ ఇవన్నీ ఎక్కువగా మంత్రి వర్గం నిర్ణయిస్తోందని స్థానికులు చెప్పుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఒకే ప్రశ్న: "ఎవరిని మంత్రి చూస్తున్నారు?" అని. మంత్రి వర్గం అభ్యర్థిని ప్రకటించకముందే వర్గాలు ఒక్కరినొకరు ఎదుర్కొనే స్థాయికి చేరాయి. చాలాచోట్ల మంత్రి వర్గం చెప్పే ఒక్క నిర్ణయం గ్రామ రాజకీయాలను పూర్తిగా మార్చేస్తోంది.

ఇక ముత్తారంలో ఓడెడ్, ముత్తారం, రామగిరి లో నాగేపల్లి, రత్న పూర్, మంథని లో పలు గ్రామాలు ప్రత్యేకంగా హాట్‌స్పాట్‌లుగా మారాయి. ఎక్కడ చూసినా ఇంటింటా సమావేశాలు, సైలెంట్ క్యాంపెయిన్‌లు, రాత్రి సమావేశాలు, యువత నిర్వహించే వాట్సప్ గ్రూప్ చర్చలు ఇవి గ్రామ రాజకీయాలను మరింత వేడి చేస్తున్నాయి. సోషల్ మీడియా ఈసారి ప్రచారంలో ప్రధాన ఆయుధంగా మారింది. ఒక్క రీల్, ఒక్క వీడియోతో వర్గం మీద వర్గం ఆరోపణలు చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది.

టెన్షన్ పరిస్థితులు పెరగడంతో పోలీసులు కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాలకు రాత్రి పహరాలు, మద్యం సరఫరాపై కట్టడి, వర్గాల కౌన్సిలింగ్ వంటి చర్యలు చేపట్టారు. ప్రతీ ఎన్నిక చిన్నదే అయినా, ప్రభావం మాత్రం పెద్దదే——పంచాయతీ ఎన్నికల్లో గెలుపు గ్రామన్నీ కాదు, వర్గానికే ప్రతిష్టప్రశ్నగా మారింది. అందుకే ఈసారి మంథని నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలు కేవలం స్థానిక ఎన్నికలు కాదు, వర్గాల భవిష్యత్తు, కుల సమీకరణల ప్రభావం, నాయకత్వ పోరాటం——all combinedగా ఒక పెద్ద రాజకీయ యుద్ధభూమిలా మారిపోయాయి.

మొత్తానికి చూస్తే——మంథని నియోజకవర్గంలో ఈసారి పల్లెల్లో కనిపిస్తున్న ఎన్నికల రంగం ప్రశాంతంగా ఉండే అవకాశం చాలా తక్కువ. ప్రతి గ్రామం రెండు కాదు, మూడు నాలుగు వర్గాలుగా విడిపోయి ఆత్మగౌరవం, ఆధిపత్యం, రాజకీయ భవిష్యత్తు కోసం గట్టి పోరులోకి దిగింది. ప్రజాస్వామ్య పండుగ పేరుతో మొదలైన ఈ ఎన్నికలు, వర్గపోరు రూపంలో ఇప్పుడు పెద్ద రాజకీయ అగ్నిపర్వతంగా పేలుతున్నాయి.





## లద్నాపూర్ లో తల్లి–కొడుకు బరిలో... గ్రామ రాజకీయాలకు కొత్త మలుపు

**మంథని డిసెంబర్ 07 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం లద్నపూర్ గ్రామపంచాయతీలో ఈసారి సర్పంచ్ ఎన్నికల హడావుడిలో ఒక ఆసక్తికరమైన రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. అదే కుటుంబానికి చెందిన తల్లి-కొడుకు ఇద్దరూ గ్రామంలో భిన్న వార్డుల నుంచి బరిలోకి దిగి గ్రామ రాజకీయాలకు కొత్త చర్చనీయాంశమయ్యారు. లద్నాపూర్ గ్రామపంచాయతీ 7వ వార్డు నుంచి కొడుకు, 10వ వార్డు నుంచి తల్లి వార్డు మెంబర్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. ఒకే ఇంటి నుండి ఇద్దరూ నామినేషన్లు వేయడం గ్రామంలో చురుకైన చర్చకు దారితీసింది. కుటుంబంలోని ఇద్దరూ పోటీ చేయడం వెనుక గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల వేళ పల్లెల్లో రాజకీయ వేడి పెరుగుతున్న తరుణంలో లదనాపూర్ గ్రామంలో తల్లి-కొడుకు బరిలో దిగిన విషయం ఓ ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రామ సమస్యలు, అభివృద్ధి పట్ల కుటుంబం చూపుతున్న ఆసక్తిని కొంతమంది ప్రశంసిస్తుండగా, మరి కొందరు మాత్రం కుటుంబ రాజకీయాలా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న ఈ పరిణామం ఎన్నికల క్షేత్రంలో కొత్త రకం ఉత్కంఠను తీసుకువచ్చింది. తల్లి-కొడుకు విజయం సాధిస్తే గ్రామానికి రెండు వార్డుల అభివృద్ధి ఒకే కుటుంబం భుజాన వేసుకున్నట్టే అవుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. లదనాపూర్ పంచాయతీలో ఇప్పటికే వర్గపోరు ఉధృతమై ఉండగా, ఈ తల్లి-కొడుకు పోటీ ఆ రాజకీయ ఉష్ణోగ్రతను మరింత పెంచింది.

## కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఒర్రె స్వరూప – సదయ్య భారీ మెజారిటీతో గెలిపించండి...

- **మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**



**మంథని డిసెంబర్ 07 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గొర్రె స్వరూప సదయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని మంతిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు తొట్ల తిరుపతి యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆడబిడ్డలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కల్వచర్ల గ్రామ పంచాయతి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నమూనా బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ 1 ఒర్రె స్వరూప - సదయ్య గారి ఉంగరం గుర్తుకే మన ఓటు వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని యాదవ్ గారు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు ప్రచారంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడే గ్రామాలు నిజమైన అభివృద్ధి సాధిస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రతి ఇంటికి చేరే సమగ్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను పిలుపునిచ్చారు. అలాగే, కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు మరియు ఇతర సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని యాదవ్ గారు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో గుర్తుచేసిన వైఫల్యాలు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందించకపోవడం ప్రజలను ఆశలమీద మోసం చేయడం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తున్న సంక్షేమ చర్యలు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఉచిత విద్యుత్ సన్న బియ్యం పంపిణీ సన్న వడ్లపై బోనస్ కట్టింగ్ లేకుండా వడ్ల కొనుగోలు రైతులకు ₹2 లక్షల రుణమాఫీ ఆరోగ్యశ్రీ పరిమితిని ₹10 లక్షలకు పెంపు అని వివరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నాయకులు మహిళా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలి ..

- **మద్యం డబ్బుకు విలువైన ఓటును అమ్ముకోవద్దు**
- **పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్-ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ఐ సురేష్ .**

**పినపాక , డిసెంబర్ 7 (డి డి 9 వార్త)**

పినపాక స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పార్టీ నాయకులు, ప్రజలు సహకరించాలని ఈ బయ్యారం ఎస్సై సురేష్ కోరారు. ఆదివారం పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ కొత్త గుంపు గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. ఆ ఓటు హక్కును డబ్బు ,మద్యానికి అమ్ముకోవద్దని సూచించారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలి కానీ అనవసరంగా గొడవలకు వెళ్ళవద్దని సూచించారు. గొడవలకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి హిందువు భగవద్గీత శ్లోకాలు కంఠస్థం ఉండాలి....

- **హిందూ ఐక్యతే దేశం బలానికి పునాది....**
- **ఆర్ఎస్ఎస్ ప్రచారక్ భానుచందర్**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 07 (డిడి 9 వార్త):**

గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ శివాలయం వద్ద ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాలు, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలు కోలాటంతో వేడుకకు ప్రత్యేక శోభనీ తెచ్చారు. ఈ కార్యక్రమ ప్రధాన వక్త భానుచందర్, RSS ప్రచారక్ మాట్లాడుతూ, "హిందూ ఐక్యతే దేశ బలానికి పునాది, భారత్ విశ్వగురు స్థానం వైపు దిశా సాగుతోంది" అని పేర్కొన్నారు. ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన వారిలో హిందూ సమ్మేళనం నిర్వహణ అధ్యక్షులు కరివేదా సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి తోట ప్రవీణ్, అలాగే ఈసంపెల్లి వెంకన్న, రాములు, RSS నగర కార్యవహా పెడిపెల్లి రామ్మూర్తి, సహ కార్యవహ మంతెన శ్రీనివాస్, ఉమాపతి, అంబటి సతీష్, శివాలయ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, బండారి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందూ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బీఆర్ఎస్ నాయకులకు ఓటమి భయంతోనే తప్పుడు మాటలు:

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం ..

**పినపాక, డిసెంబర్ 7 (డి డి 9 వార్త) ఆర్చి...**

పినపాక , టిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీపై అసభ్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం ఆరోపించారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మూడు గ్రామపంచాయతీ సర్పంచులు ఏకగ్రీవం చేసుకున్నామని, అదే విజయ డంకా మోగించి 20 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మీ కంటికి కనిపించడం లేదా అంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. దళిత బంధు, బీసీ బందు పేరుతో మీరు తీసుకున్న ముడుపులు మర్చిపోయారా అంటూ మండిపడ్డారు. ఆ బందులో మీరు చేసిన అవినీతి నే మీ పార్టీని బొంద పెట్టిందని తెలిపారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకొని ఇప్పటికైనా మార్పు తెచ్చుకొని ప్రజాక్షేత్రంలో ప్రచారం చేయాలని కోరారు. ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని 11వ తేదీన అది ప్రజలే నిరూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుం లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి వెంకట రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొంది రాదా, చీకటి సత్యం, కాంతారావు, ఎట్టి సర్వేశ్వరరావు, వీరాస్వామి, టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థులు ,తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక సంస్థల ఎన్నికల కొడ్ కు ప్రతి ఒక్కరు లోబడి ఉండాలి డీసీపీ భూక్యా రాంరెడ్డి

- **స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలి-ఏసిపి మడత రమేష్**

**డిసెంబర్ 06 (డిడి 9 వార్త):**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో స్థానిక ఎన్నికల ప్రవర్తన, నియమావళి (ఎన్నికల కోడ్) పై ముఖ్య అతిథి డిసిపి భూక్య రాంరెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఈకార్యక్రమానికి డిసిపి భూక్య రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు, అభ్యర్థులు,పార్టీ ప్రతినిధులకు, యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు. అలాగే ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు. వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం చట్టపరంగా నేరమని వివరించారు.గ్రామంలో శాంతిని భంగం చేసే ఏదైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సూచించారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్ ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు.ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు,మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పమన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని డిసిపి భూక్య రాంరెడ్డి ప్రజలకుసూచించారు. ఈ కార్యక్రమంలోడిసిపి భూక్య రాంరెడ్డి , ఏసీపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తంగేళ్ల ప్రవీణ్ కుమార్ , అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకులు లావణ్యా పర్యటన

- **చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో రికార్డుల తనిఖీ**
- **అభ్యర్థులు విధిగా వ్యయ నియమావళి పాటించాలి**
- **పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**భద్రాచలం, డిసెంబర్ 07 ( డిడి9 వార్త)**

ఎన్నికల వ్యయ నియంత్రణలో భాగంగా ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య మరియు ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ ఏ.వీ. రెడ్డి ఆదివారం నాడు చర్ల మరియు దుమ్ముగూడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు ఖచ్చితత్వాన్ని పాటించేలా చర్యలు చేపట్టారు. ముందుగా అధికారులు దుమ్ముగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ పత్రాలు, ఎన్నికల వ్యయ నమోదు రిజిస్టర్లు, షాడో రిజిస్టర్, రసీదులు మరియు ఇతర లావాదేవీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యయ పరిమితుల అమలు, పత్రాల నిర్వహణలో ఉండాల్సిన ఖచ్చితత్వం, మరియు పారదర్శక విధానాలపై సంబంధిత సిబ్బందికి పలు ముఖ్య సూచనలు అందజేశారు. తరువాత అధికారులు చర్ల మండలంలో కూడా వ్యయ రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**అభ్యర్థులకు స్పష్టమైన ఆదేశాలు**

రికార్డుల తనిఖీ అనంతరం, అధికారులు చర్ల మండలంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఎన్నికల వ్యయ నియమావళిని కచ్చితంగా పాటించాలని లావణ్య స్పష్టం చేశారు. ప్రతి ఖర్చు లావాదేవీని తగిన ఆధారాలు (వోచర్లు) మరియు రసీదులతో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిర్ణీత సమయానుసారంగా వ్యయ రిపోర్టులను సమర్పించాలని అధికారులు ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, రికార్డుల నిర్వహణలో ఏవైనా లోపాలు గుర్తించిన పక్షంలో తక్షణమే సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ టీములు, ఎంపిడిఓ సిబ్బంది మరియు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు





# ఘనంగా బ్రహ్మ దేవ్ శర్మ ఐఏఎస్ 10 వర్ధంతి

- **ఘన నివాళులర్పించిన గొండ్వాన సంక్షేమ పరిషత్...**

**డిసెంబర్ 7 డిడి 9 వార్త వెంకటాపురం.**

భూమికి అడవికి ఆదివాసులకు వారధిగా నిలబడ్డా బ్రహ్మదేవ శర్మ ఐ ఏ ఎస్ 10వ వర్ధంతి సభ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం వెంకటాపురంలో ఘనంగా నిర్వహించారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ,కొమరం భీం కాలనీ ఆదివాసులు బీడీ శర్మకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసుల ఆత్మబంధువు,ఆదివాసి హక్కుల గొంతుక బీడి శర్మ అని పూనెం సాయి అన్నారు.బీడీ శర్మ ఆదివాసుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని,ఆదివాసుల స్వయంపాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆదివాసుల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరమని అన్నారు.మొట్టమొదటి వచ్చి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసే ఒక రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు.ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు ఎదుర్కొన్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసులపై దమనకాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకపు ఆదివాసులను ఈ ప్రభుత్వం నయవంచన చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో లంబాడి వర్గానికి చెందిన అభ్యర్థులకు సర్పంచ్ పోటీ చెపిస్తున్నారని,ఎలా అవకాశాలు కల్పిస్తుందని దీని ఆదివాసి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఏ పార్టీ అయితే లంబాడి వర్గానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందో ఆ పార్టీల్ని ఏజెన్సీ గ్రామాల నుండి బహిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య,రాజేష్ గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి విభజన పాపం బీజేపీదే - సీపీఐ(ఎం)

- **ఐదు పంచాయతీల అప్పగింతపై తేదీ ప్రకటించాలి.**
- **భద్రాచలం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సీపీఐ(ఎం) సిద్ధం - బండారు రవికుమార్ సవాల్**
- **చట్టాల పేరుతో అరాచకాలు సృష్టించే వారిని ఓడించండి - ఏజే రమేష్ పిలుపు**



**భద్రాచలం డిసెంబర్ 07 డిడి9 వార్త**

భద్రాచలాన్ని ముక్కలు చేస్తూ, అర్ధరాత్రి ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఐదు గ్రామ పంచాయతీలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన పాపం పూర్తిగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ తీవ్రంగా విమర్శించారు. నేడు భద్రాచలం ఎదుర్కొంటున్న ఉనికి సమస్యకు, పట్టణం విస్తరణకు స్థలం లేకపోవడానికి బీజేపీయే కారణమని ఆయన ఆరోపించారు. ఆదివారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ, పోలవరం కోసం భద్రాద్రి రామయ్యను, ఈ ప్రాంత ప్రజలను ముంచాలని చూస్తున్న బీజేపీ, ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని భద్రాచలం ప్రజలను ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. ఈ ప్రాంతానికి బీజేపీ చేసిన ద్రోహాన్ని సరిదిద్ది, ఆ ఐదు పంచాయతీలను ఎప్పుడు భద్రాచలానికి అప్పగిస్తారో తక్షణం తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో సీపీఐ(ఎం) చేసిన అభివృద్ధి, బీజేపీ చేసిన ద్రోహంపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, చర్చకు తేదీ, స్థలం ప్రకటించాలని రవికుమార్ బీజేపీకి సవాల్ విసిరారు. జిల్లాల ఏర్పాటు సందర్భంగా కూడా బీజేపీ చేసిన ద్రోహం కారణంగానే భద్రాచలం జిల్లాగా మారే అవకాశాన్ని కోల్పోయిందని ఆయన గుర్తుచేశారు. ఐదు పంచాయతీల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ 'దొందు దొందే' అన్న వైఖరిని ప్రదర్శిస్తున్నాయని రవికుమార్ విమర్శించారు.

**చట్టాల పేరుతో అరాచకాలు సృష్టించేవారిని ఓడించండి:**

పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ, చట్టాలను అడ్డుపెట్టుకుని గిరిజన, గిరిజనేతర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అరాచకాలు సృష్టించే వారిని గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. డబ్బులతో ఎన్నికలలో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఇసుక దోపిడీ కోసమే అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యేకు కూడా భద్రాచలం ప్రజలు పంచాయతీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి అధ్యక్షత వహించగా, పలువురు జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

---

## బీ ఆర్ ఎస్ – కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత,

# అంబేడ్కర్ సెంటర్ వద్ద మాజీ ఎమ్మెల్యే రేగా ధర్నా..

**పినపాక, డిసెంబర్ 7 డి డి 9 ఆర్సి..**



మణుగూరు, మండలంలో బీ ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చెలరేగింది. స్థానిక ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య మాటామాటా, చర్చలు, ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ క్రమంలో టిఆర్ఎస్ (ప్రస్తుతం బీ ఆర్ ఎస్) పార్టీ ప్రచార వాహనం డ్రైవర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారంటూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆరోపణలు చేశారు.

తమ పార్టీ ప్రచార వాహనం ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సమయంలో, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుని డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డారని రేగా పేర్కొన్నారు. ఎన్నికల వేళ శాంతిభద్రతలను భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తిస్తోందని ఆరోపిస్తూ, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఘటన జరిగిన వెంటనే పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకున్నారు.

ఈ ఘటనపై నిరసన తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నాకు దిగారు. తమ కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారికి పోలీసుల నుండి కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ తీవ్ర స్థాయిలో నినాదాలు చేశారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలు, నాయకులు, స్థానిక యువకులు భారీగా చేరడంతో అంబేద్కర్ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు ఇరు పార్టీల నాయకులతో చర్చలు చేపట్టారు.

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు సమాచారం. పెరుగుతున్న రాజకీయ తగాదాలు ఎన్నికల వేళ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరు పార్టీల నాయకులు ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

---

# సర్పంచ్ పదవికి ఐదుగురు నామినేషన్లు

- **కాంగ్రెస్ శ్రేణుల నుండి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు**
- **బీజేపీ,కాంగ్రెస్,బిఆర్ఎస్ ల నుంచి ముగ్గురు**
- **రసవత్తరంగా మారిన గుర్రేవుల పంచాయితీ**

**కన్నాయిగూడెం,డిసెంబర్7,(డిడి9 వార్త):**

మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా గుర్రేవుల గ్రామ పంచాయితీలో సర్పంచ్ స్థానం కోసం ఐదుగురు అభ్యర్థులు రంగంలోకి దిగడంతో స్థానిక రాజకీయాలు హోరాహోరిగా మారాయి.

సర్పంచ్ పదవికి కాంగ్రెస్ శ్రేణుల నుంచి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేయగా, అధికారికంగా కాంగ్రెస్ తరఫున మరో అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. పార్టీ గుర్తు ఉన్న అభ్యర్థికి ఓటు వేయాలా? లేక కాంగ్రెస్‌కు అనుబంధంగా నిలుస్తున్న స్వతంత్రులను మద్దతు పలకాలా? అన్న అయోమయంలో ఉన్నట్లు సమాచారం.

ఇక బీజేపీ నుండి ఒకరు, బీఆర్ఎస్ పార్టీ నుండి ఒకరు నామినేషన్లు సమర్పించడంతో మొత్తం పోటీ ఐదు గురికి చేరింది. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు పెరగడంతో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల వైపుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని గ్రామస్థుల వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి యువత పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి కూడా బలమైన పోటీదారుగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ-బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనే అవకాశాలున్నాయని ప్రజలు అంచనా వేస్తున్నారు.

ఉపసంహరణ దశలో అభ్యర్థులు పత్రాలు వెనక్కి తీసుకుంటారా? లేక పోటీ యథాతథంగా కొనసాగి హోరాహోరీగా ఎన్నిక జరిగేనా? లేదా ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక ముగిసేనా? అన్నది మరి కొన్ని రోజుల్లో స్పష్టమవనుంది.

---

# అధికారుల సాక్షిగా అక్రమ కట్టడాలు

**మహాదేవపురం డిసెంబర్ 7 (డిడి 9వార్త )**



మహదేవపురం మండల కేంద్రంలో నడి ఒడ్డున ఎర్ర చెరువు కాలువలను కబ్జా చేస్తున్న విషయం అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్) మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెరువుల కాలువ భూములను యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న దానికి నాల కన్వర్షన్ ఉందా లేదా అన్నారు. రైతులకు చెరువు కాల్వ నీరు అందకుండా అడ్డు కట్ట వేస్తున్న వారిపై చర్యలకు ఎందుకు వెనుకాడుతున్నారని, ఇందులో ఆయా శాఖల అధికారులకు ఏమైనా వాటాలు ఉన్నాయా అంటూ ఆయన ఆరోపించారు. వర్షకాలం రాగానే కాల్వలు గుర్తుకు వస్తాయా అప్పటి వరకు పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

---



# గ్రామ అభివృద్ధి ,ప్రజా సేవే లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి వీర్ పాల్( బ్రహ్మీ )

**పెద్దపల్లి జిల్లా, (డి డి 9 వార్త): డిసెంబర్ 07**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామం లోని గ్రామ సర్పంచి అభ్యర్థి మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాల్ (బ్రహ్మీ) మాట్లాడుతూగ్రామ అభివృద్ధి ప్రజా సేవే లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి వీర్ పాల్ అన్నారు.ఈ సందర్భంగా మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేడారం వీర్ పాల్(బ్రహ్మీ) మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నన్ను అభిమానిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రజలు నా వెంట ఉంటూఆయనా పైన నమ్మకంతో నన్ను అభిమానిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రజలు నా వెంట ఉంటూ ఇంటింటా, వారసంత మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. నిర్వహించడం జరిగింది.అనంతరం మేడారం వీరు పాల్ (బ్రహ్మీ ) మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కొరారు.గ్రామ అభివృద్ధి కొసం వచ్చానని, నిస్వార్థంగా పాలన అధికారిగా కాకుండా ప్రజా సేవకుడిగా, గ్రామ పాలన అధికారిగా కాకుండా, గ్రామ సిబ్బందిగా , గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధి దెయ్యంగా, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా ఎల్లవేళలా ఎవరికీ ఎపద వచ్చిన వారికీ నేను ఉన్నాను అంటూ ప్రజల సమస్య తన భుజంపై వేసుకుంటూ ప్రజాసేవకే అంకితం అంటూ మీ ముందుకు వస్తున్నాను అంటూ అభ్యర్థి మేడారం వీర్పాల్ (బ్రాహ్మీ) తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యల పట్ల అనుభవం , పని చేసే తత్వం సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బలపరిచిన నాకు మి అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఒటర్లను మేడారం వీర్ పాల్ ( బ్రహ్మీ) తన బ్యాటు గుర్తుపై ఓటవేసి గెలిపించాలని గ్రామ ప్రజలనుకొరారారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాత్రి 10 గంటలకు సామాన్యుడిలా సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

- **బైక్ పై వెళ్ళి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ.**
- **ప్రభుత్వ వైద్యంపై భరోసా!**
- **పేదలకు మెరుగైన వైద్యంపై దృష్టి పెట్టాలని సూచన.**
- **వైద్యులు సిబ్బందికి అభినందనలు.**

**భద్రాచలం, డిసెంబర్ 07 (డిడి9 వార్త)**

పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఉన్నతాధికారులు ఎంత నిబద్ధతతో ఉన్నారో నిరూపిస్తూ, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఆదివారం రాత్రి అసాధారణ రీతిలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సామాన్యుడి వేషంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం రాత్రి దాదాపు 10 గంటల సమయంలో, ఎటువంటి హంగూ ఆర్భాటం లేకుండా, ఒక సామాన్య పౌరుడి మాదిరిగా ద్విచక్ర వాహనం పై ఆసుపత్రికి చేరుకున్న సబ్ కలెక్టర్ తనిఖీలు అందరినీ ఆశ్చర్యపరిచాయి.

**రోగులతో మాట్లాడి వివరాలు**

సబ్ కలెక్టర్ ఆసుపత్రిలోకి నేరుగా వార్డుల్లోకి వెళ్లి, చికిత్స పొందుతున్న పేద ప్రజలతో సబ్ కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది ప్రవర్తన, మందుల లభ్యత, పరిశుభ్రత గురించి ఆసుపత్రిలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సంతృప్తికరమైన సేవలు అందుతున్న తీరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**వైద్య బృందానికి అభినందనలు**

పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఆసుపత్రి సిబ్బందిని, ముఖ్యంగా సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ నేతృత్వంలోని వైద్య బృందాన్ని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం రాత్రి విధుల్లో ఉన్న డాక్టర్ పోతరాజు ప్రశాంత్ మరియు ఇతర సిబ్బంది అంకిత భావం పట్ల సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. "డాక్టర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి, సామాన్య పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం ఎప్పటికప్పుడు అందాలి" అని వైద్యులకు స్పష్టం చేశారు. పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. పేదలకు వైద్యం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని వైద్యులకు సూచించారు. "ప్రభుత్వ ఆసుపత్రిపై సామాన్య, పేద ప్రజలకు నమ్మకం పెంచేందుకు వైద్యులు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.

**ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచిన తనిఖీ**

సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సామాన్య పౌరుడిలా వచ్చి చేసిన ఈ ఆకస్మిక తనిఖీ, ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై భరోసాను, నమ్మకాన్ని మరింతగా పెంచింది. ఉన్నతాధికారులు ఈ స్థాయిలో పేదల ఆరోగ్య సంరక్షణ పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహించడం అభినందనీయం అని స్థానికులు పేర్కొన్నారు.



# డబ్బు దొంగలు వస్తారు జాగ్రత్త

## - రావులపల్లి రాంప్రసాద్ హెచ్చరిక

- **మీ ఓటుతో మానే రామకృష్ణకు పట్టం కట్టండి.**
- **సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించండి -- సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అభ్యర్థన**



**భద్రాచలం డిసెంబర్ 07 (డిడి9 వార్త)**

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నించే వారి పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ గట్టిగా హెచ్చరించారు. అలాంటి వారిని 'డబ్బు దొంగలు' గా అభివర్ణించారు. సిపిఎం, గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసీ జె.ఏ.సి. మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, వార్డు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ రావులపల్లి రాంప్రసాద్ ఆదివారం భద్రాచలం పట్టణంలోని 17, 18, 19 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జగదీష్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం పట్టణానికి రామకృష్ణ సర్పంచ్‌గా ఉంటేనే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను బిఆర్ఎస్ కూటమి తీసుకుంటుందని వెల్లడించారు. ఇప్పటికే మానే రామకృష్ణ విజయం ఖరారైందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లందరితో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రయత్నించాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు గుర్తు చేశారు.

**-- సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించండి-- మానే రామకృష్ణ**

అనంతరం సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా అయ్యే అవకాశాన్ని స్థానిక ప్రజలు తనకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటేసి తనను ఆశీర్వదించాలని, తాను గెలిస్తే పుణ్యక్షేత్రానికి సేవ చేసే గొప్ప భాగ్యం కలుగుతుందని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం తాము ఇప్పటికే చక్కని మ్యానిఫెస్టోను సిద్ధం చేశామని తెలిపారు. తమ కూటమి ఎంతో ఆలోచించి ఈ నిర్ణయాలు తీసుకుందని, తాను సర్పంచ్‌గా గెలిస్తే ఆ హామీలను తక్షణమే అమలు చేసి తీరుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్, 17వ వార్డు కూటమి అభ్యర్థి కనితి రాధ, 18వ వార్డు కూటమి అభ్యర్థి తెల్లం కామేశ్వరి, 19వ వార్డు కూటమి అభ్యర్థి మురాల శిరీష, ఆయా వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల మద్దతు 'బి.ఆర్.ఎస్' కూటమికే

- **స్వయంపాలన, స్వయం నిర్ణయాధికారం కోసమే ఏకమయ్యాం**
- **భద్రాచలం పంచాయతీ పోరులో ఏకమైన ఆదివాసీ సంఘాలు**
- **సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణకు సంపూర్ణ మద్దతు.**
- **మానే రామకృష్ణ గెలుపే మా లక్ష్యం**



**భద్రాచలం, డిసెంబర్ 7 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ఐక్యత, గుర్తింపు, స్వయం పాలన, స్వయం నిర్ణయాధికారం అనే ప్రధాన లక్ష్యాల సాధన కోసం ఆదివాసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం, గోండ్వాన దండాకారణ్య పార్టీల కూటమి అభ్యర్థులకు, ముఖ్యంగా సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆదివాసీ సంఘాలు ఏకగ్రీవంగా ప్రకటించాయి. ఆదివారం నాడు భద్రాచలంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) సమావేశం కొమరం మల్లు దొర అధ్యక్షతన జరిగింది. ఈ కీలక భేటీలో పలు ఆదివాసీ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని తమ రాజకీయ మద్దతును వెల్లడించారు.

**ప్రశ్నించే అధికారం కోసం పోరాటం**

ఈ సందర్భంగా ఆదివాసీ సేన నాయకులు గుండు శరత్ మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారానే ఆదివాసీ సమాజానికి ప్రశ్నించే అధికారం, స్వయంపాలన, స్వయం నిర్ణయాధికారాలు దఖలు పడ్డాయని గుర్తు చేశారు. ఎంతోమంది ఆదివాసీ పోరాట వీరుల త్యాగాల ఫలితంగా ఈ హక్కులు వచ్చాయని, ఈ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆదివాసీల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఈ కూటమి కృషి చేస్తుందనే నమ్మకంతోనే మద్దతు ఇస్తున్నామని నేతలు స్పష్టం చేశారు.

**మద్దతు తెలిపిన ప్రముఖులు**

ఈ సమావేశానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కొమరం మల్లు దొర, ఆదివాసీ సేన నాయకులు వజ్జా జ్యోతిబసు, ఆదివాసీ పటేల్ పరిషత్ నుండి రేసు ఆదినారాయణ, జీఎస్పీ నుండి పాయం సత్యనారాయణ, అభ్యుదయ సంఘము నుండి కోర్స చిట్టిబాబు దొర, ఆదివాసీ యువత నుండి మిడియం అఖిల, ఆదివాసీ మహిళా సేన నుండి కోడి శ్రీదేవి సహా పలువురు ముఖ్య నాయకులు హాజరై బీఆర్ఎస్ కూటమికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# పుట్టగొడుగుల్లా లక్కీ లాటరీ లు

- **చోద్యం చూస్తున్న అధికారులు**

**భూపాలపల్లి డిసెంబర్ 7 ( డిడి 9వార్త )**

"పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చేస్తుంది" అనే సామెత ఇక్కడ జరుగుతున్న సంఘటనలకు అద్దం పడుతుంది. అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారుల మౌన ముద్రతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఆయా శాఖల అధికారుల మౌనానికి కారణాలు ఏమైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు మాత్రం దర్జాగా సాగిపోతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గ కేంద్రాన్ని ఓ దందా కు డెన్‌గా వాడుకుంటున్న డాన్ మరో దందకు తెరలేపాడు. రాజకీయ నాయకుల వద్ద తనకున్న పరపతిని ఉపయోగించుకుంటూ నిషేధమైన లక్కీ లాటరీలను కొనసాగిస్తున్నాడు. మంథని, గోదావరిఖని రహదారిలో ఉన్న భూమిని లక్కీ లాటరీ పేరున విక్రయించుకొని సొమ్ము చేసుకునే ప్రయత్నంలో ఉన్నాడు. మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 200 రెండు వందల గజాల పైచిలుకు భూమిని విక్రయించుకునేందుకు ఒక వెయ్యి టోకెన్లతో ఒక్కోటి రెండు వేల రూపాయలకు విక్రయిస్తూ వచ్చే ఉగాది నాటికి లక్కీ డ్రా తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ వ్యవహారం అంతా బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ, ఈ అక్రమ లాటరీ దందాను అడ్డుకోవాల్సిన ఆయా శాఖల అధికారులు మాత్రం చేష్టలు ఉడిగి చూస్తూ తమ సహజ స్వరూపాన్ని బయట పెట్టుకుంటున్నారు.




# మూడు గ్రామాల అభివృద్ధికి చేయూతనిస్తా

- **కాటాపురం రోడ్ షో లో పలు అభివృద్ధి పనులకు హామీ**
- **దామెరవాయి,కొత్తూరు మధ్య 5 కిలోమీటర్ల రోడ్డు**
- **కాటాపురం గ్రామంలో శివాలయం నిర్మాణం**
- **ఎన్నికలు ముగిసిన వెంటనే మంజూరు కల్పించి పనులు ప్రారంభిస్తా**
- **మంత్రి సీతక్క**



**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 07 డిడి 9 వార్త**

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందిస్తామని శిశు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. మండలంలోని కాటాపురం మరియు బీరెల్లి గ్రామాల్లో పర్యటించిన ఆమె, కాటాపురం క్రాస్ రోడ్డు వద్ద భారీ రోడ్‌షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అన్నీ తమ దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా దామెరవాయి కొత్తూరు మధ్య 5 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరించగా, ఈసారి ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ రోడ్డుకు మంజూరు కల్పించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా దామెరవాయి, కాటాపురం గ్రామాల్లో రెండో దఫా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో చెప్పినట్లే కాటాపురం గ్రామంలో శివాలయం నిర్మాణం చేపడతామని మరోసారి స్పష్టం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయం సాధించించి అభివృద్ధి పథంలో నడిచే అవకాశం కల్పించాలని ఆమె ప్రజలకు సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు జరిగాయని, రాబోయే రోజుల్లో మరిన్ని పనులు చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క చెప్పారు. కాటాపురం సర్పంచ్ అభ్యర్థిగా ఖలీల్, అలాగే వార్డు సభ్యులుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెడితే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

సీతక్క పర్యటనలో కాటాపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతలు తరలివచ్చారు.

మంత్రి సీతక్క పర్యటనలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్,ముజాఫర్, మద్దూరి రాములు, కొండాయి నర్సింహులు, అభిద్ హుస్సేన్, పల్నాటి సత్యం, మద్దూరి రాజు, చిరంజీవి, మేడిశెట్టి ఆనందం, జయమ్మ, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, ఓర్సు రామారావు ,మండల నాయకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 'హరిశ్చంద్ర నాయక్ ' గెలుపు భద్రాద్రి అభివృద్ధి కి మలుపు

- **బీజేపీ స్పోక్స్‌పర్సన్ మాధవి లత**
- **కేసీఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలపై మాధవి లత తీవ్ర విమర్శలు**
- **మోదీ సర్కార్ చేపట్టిన అభివృద్ధి పనులే బీజేపీని గెలిపిస్తాయని ధీమా**
- **ప్రధాని మోదీ హయాంలోనే భద్రాద్రికి నిధులు, రైల్వే మార్గం మంజూరు**



**భద్రాచలం, డిసెంబర్ 07 (డీడీ9 వార్త)**

భద్రాద్రి దివ్యక్షేత్రం అభివృద్ధిని గాలికొదిలేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై బీజేపీ జాతీయ స్పోక్స్‌పర్సన్ మాధవి లత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పట్టణంలో ఆదివారం బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'పాకిస్తాన్, ముస్లిం జపం' చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రామయ్య కల్యాణానికి ఒక్కసారి మాత్రమే తలంబ్రాలు తెచ్చారని, ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ. 100 కోట్లు నిధులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మంజూరు చేసిన గ్రామ పంచాయతీ నిధులను కూడా కేసీఆర్ ప్రభుత్వం సరిగా ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు.

**అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అవుతుందని అన్నారు**

మోదీ ప్రభుత్వం భద్రాద్రి జిల్లాకు ఎయిర్‌పోర్ట్ మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం స్థలం చూపడంలో విఫలమైందని మాధవి లత ఎద్దేవా చేశారు. భద్రాచలం నుండి ఒడిస్సా మల్కన్‌గిరి మీదుగా పాండురంగాపురం వరకు రూ. 3592 కోట్లతో 173 కిలోమీటర్ల రైల్వే మార్గాన్ని మోదీ ప్రభుత్వం నిర్మిస్తోందని తెలిపారు. కేసీఆర్ హామీ విస్మరిస్తే, బీజేపీ ప్రభుత్వం 'ప్రసాద్ స్కీం' ద్వారా భద్రాద్రి అభివృద్ధికి రూ. 93 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. భద్రాద్రి రామయ్యను రాజకీయ చక్రబంధం నుంచి బయటకు తీసుకురావాలంటే, విద్యావంతుడైన హరిశ్చంద్ర నాయక్‌ను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. పట్టణంలో జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ మీదుగా యూబీ రోడ్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసారి భద్రాచలంలో బీజేపీ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ విజయం తథ్యం అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కురుచేటి రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు

# SL ప్రీమియర్ లీగ్‌లో పాపిరెడ్డి రెడ్డి జట్టు విజయం

- **బహుమతి ప్రదానం చేసిన రవి యాదవ్**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 7,(డిడి9 వార్త)**

మోయినాబాద్‌లో ఆదివారం జరిగిన SL ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన పాపిరెడ్డి రెడ్డి జట్టుకు రవి యాదవ్ ట్రోఫీ అందజేశారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రత్యేక విభాగాల పురస్కారాలను ప్రకటించారు:

మాన్ ఆఫ్ ద మ్యాచ్: పాండు
బెస్ట్ బౌలర్: మోహన్
బెస్ట్ రన్నర్స్: వీర్ మరాఠా XI

**ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ**

“యువత ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు అత్యుత్తమ వేదిక. టీమ్ స్పిరిట్, క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షన ఇవన్నీ క్రీడల్లో మిళితమై ఉంటాయని భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు మా నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది” అని తెలిపారు.

కార్యక్రమంలో అంకం రాజు (కెప్టెన్), శివాజీ, పవన్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధనే మనం ఇచ్చే ఘన నివాళి

- **డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్,డిసెంబర్ 7, (డిడి9 వార్త):**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో కీసర లోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 200వ జ్ఞాన మాల కార్యక్రమంలో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణానికి అద్దంలాంటి పాత్ర పోషించారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం ప్రతి భారత పౌరుడికి చేరేలా పోరాడిన మహనీయుడు. ఆయన కలలలోని కొత్త భారతం నిర్మాణానికి యువత ముందుకు రావాలి. విద్య, అవగాహన, హక్కుల పరిరక్షణ——ఇవి అంబేద్కర్ చూపిన దారులు. వాటిని ఆచరణలో పెడితేనే భారత ప్రజాస్వామ్యం నిజమైన బలం పొందుతుంది” అని అన్నారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, అంబేద్కర్ బోధనలు నేటి తరానికి మరింత అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం మరియు ప్రజలు కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, దమ్మైయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు రామరావు, రామిడి విజయరెడ్డి, జూపల్లి రవీందర్, నల్ల మధుసూదన్ రెడ్డి, ముద్దం వెంకటేష్ యాదవ్, చిక్కుడు రమేష్, ముదిరాజ్ దయానంద్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మేష్ గుప్తా, మచ్చని జంగయ్య యాదవ్, మహిళా నాయకురాలు కర్రే బాలమని సుమతి, మాజీ వార్డ్ సభ్యురాలు అరుంధతి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జూపల్లి సాయిలు, బోయిన ప్రవీణ్, మచ్చని శ్రీశైలం యాదవ్, కందడి సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, పిన్నింటి కృష్ణారెడ్డి, రాజు, మంచాల ప్రవీణ్, అభిలాష్ శర్మ మరియు అనేక మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# లోగుట్టు పెరుమళ్లకేరుక

ప్రముఖ పుణ్యక్షేత్రం ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయంలో దేవాదాయ శాఖ నుండి కానీ పాలక మండలి నుండి కానీ ఎటువంటి అనుమతులు నోటిఫికేషన్ లేకుండా అనధికార నియామకాల ఎలా జరిగాయి అనే విషయంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి 2016 నుంచే పాలక మండలి సైతం లేకుండానే ఉంది పుణ్యక్షేత్రం లో జరుగుతున్న వ్యవహారం పై డిడి9 వార్త ప్రచురించిన "పురోహితుల పంచాయితీ"శీర్షిక పై అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది అంతేకాదు అందుకు సంబంధించిన వారి పై కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా,ఈ నియామకాల వ్యవహారంలో ఉన్నది ఎవరు అనే విషయం పై ఆరా తీస్తున్నట్లు సమాచారం ఈఓ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం అంత జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి





- **మల్లూరు శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో నియామకాల వివాదం**
- **పురోహితుల పంచాయితీ తేలేదెన్నడు**
- **నోటిఫికేషన్ లేకుండానే నియామకాలు**
- **పరిచారికలు,సహాయ అర్చకుల నియామకాల్లో నిజమెంత**
- **ఈవో కనుసన్నల్లోనే వ్యవహారం జరుగుతుందనే ఆరోపణలు**
- **ఇంత జరుగుతున్న స్పందించకపోవడం పై అనుమానాలు**
- **పురోహితుల పంచాయితీ శీర్షికతో ఉన్నతాధికారుల ఆరా?**







**మంగపేట,డిసెంబర్ 7,(డిడి9 వార్త):**
మంగపేట మండలంలోని పవిత్ర హిమాచల క్షేత్రమైన మల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అనుమానాస్పద వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయి. 2016 నుండి పాలక మండలి లేకపోవడంతో, దేవదాయ శాఖ నుంచి ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ లేకుండానే పరిచారికలు, సహాయ అర్చకులు మరియు సిబ్బంది నియామకాలు ఎలా జరిగాయన్నదానిపై భక్తుల్లో చర్చ సాగుతోంది. ఆలయంలో బ్రాహ్మణుల అంతర్యుద్ధం జరుగుతుందని వచ్చిన కథనంతో పూజారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నిబంధనలకు అనుగుణంగా నియామకాలు జరిగాయా? ఏ అర్హతలతో అవకాశాలు ఇచ్చారన్న దానిపై ఈవో మహేష్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిసింది.

ఈ విషయంపై వివరణ కోరుతూ డి డి 9 రిపోర్టర్ ఫోన్ చేసినా, ఈవో స్పందించకపోవడంతో అనుమానాలు మరింతగా పెరుగుతున్నాయి.

**ప్రత్యేక పూజల పేరిట డబ్బులు వసూలు చేసి...**

రసీదులు జారీ చేసినా...

తీర్థ ప్రసాదాలే ఇవ్వకపోవడం పై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు